# ఆంధ్రా యూనివర్శిటి
# విశాఖపట్నం

No. UE/Auction/2014

Date: 21-11-2014

## స్వల్పకాలిక బహిరంగ వేలం ప్రకటన

హుదూద్ తుఫాను కారణముగా ఆంధ్రాయూనివర్శిటీ, విశాఖపట్నం పరిధిలో వివిధ రకముల అనేక చెట్లు నేలకొరిగినాయి. వృక్ష సంబంధమైనటువంటి వాటిని యూనివర్శిటీ నుండి వెంటనే తొలగించు ఉద్దేశ్యముతో తే 29-11-2014 దిన ఉదయము గం. 11:00 లకు ఆంధ్రాయూనివర్శిటీ ప్రధాన కార్యాలయమునందు ఎక్కడ ఉన్నది అక్కడ ప్రాతిపదికన యథాతదముగా టన్ను రేటు ప్రకారము విక్రయించుటకు నిర్ణయించడమైనది. కావున ఆసక్తిగల కొనుగోలుదారులను ఆహ్వానించడమైనది. విశ్వవిద్యాలయంలోని వివిధ ప్రాంతాలలో ఉన్న వృక్షసంబంధ వ్యర్థాలను తనిఖీచేసుకోన వచ్చును. సదరు కొనుగోలుదారులు యూనివర్శిటీ వెబ్‌సైటులో (www.andhrauniversity.edu.in) తెలుపబడిన షరతులకు అంగీకరిస్తూ సదరు ధరావత్తు రుసుముతో అంగీకార పత్రము జతపరచవలెను.

(K. RAMA MOHANA RAO)
REGISTRAR

ఆంధ్రా యూనివర్శిటి

విశాఖపట్నం

## షరతులు మరియు అంగీకార పత్రము:

1. వేలములో పాల్గొనదలచిన ఆసక్తిదారులు బహిరంగ వేలం ప్రారంభ సమయము ఉదయం గం. 11:00 లకు ముందుగా రూ. 50,000/- (అక్షరములా యాభైవేలు మాత్రమే) లను ధరావత్తుగా డిమాండు డ్రాఫ్ట్ రూపమున రిజిస్ట్రారు, ఆంధ్రాయూనివర్శిటీ, విశాఖపట్నం పేరున ఏదైనా గుర్తింపు పొందిన బ్యాంకు నందు చెల్లించి సదరు అంగీకార పత్రముతో కమిటీ వారికి అందజేయవలెను.

2. ఈ స్వల్పకాలిక బహిరంగ వేలం ప్రకటన ప్రకారము హెచ్చు ధర చెల్లించుటకు నిలచినవారు 15 రోజులలోపుల అనగా తే 14-12-2014 ది లోగా నేలకొరిగిన వృక్షసంబంధమైనటు వంటి వాటిని తమ స్వంత ఖర్చులతో ఖచ్చితముగా తరలించ వలయును.

3. వేలం టన్నుల లెక్కన నిర్వహింపబడును.

4. అమ్మకం నిమిత్తము యూనివర్శిటీ పరిధిని ఐదు ప్రాంతాలుగా తెలుపబడినది.

   (ఎ) నార్త్ క్యాంపస్ లోని ఇంజనీరింగ్ కాలేజి మరియు మద్దిలపాలెం క్వార్టర్సు.

   (బి) నార్త్ క్యాంపస్ లోని ఇంజనీరింగ్ కాలేజి హాస్టల్స్ మరియు శివాజీపాలెం క్వార్టర్సు.

   (సి) సౌత్‌క్యాంపస్ లోని ఆర్ట్సు కాలేజి, అసెంబ్లీ హాలు, కాన్వొకేషన్ హాలు, లైబ్రరీ, సిరిపురం క్వార్టర్సు, వగైరా.

   (డి) సౌత్‌క్యాంపస్ లోని సైన్సు, ఫార్మసీ, లా కాలేజీల ఏరియా, యూనివర్శిటీ గ్రౌండు, హాస్టల్స్, విజయనగరం ప్యాలెస్, వగైరా.

   (ఇ) పిఠాపురం క్వార్టర్సు ప్రాంతం లోని సీసాండ్ క్వార్టర్సు, బీచ్ క్వార్టర్సు, నాన్‌టీచింగ్ స్టాఫ్ క్వార్టర్సు, హైస్కూలు, స్కూల్ ఆఫ్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ ప్రాంతం, సీతామహాల్ హాస్టల్, బాలికల వసతి గృహములు (మహారాణి పేట), వగైరా.

   వేలం యూనివర్శిటీలోని ఐదు ప్రాంతాలను ఒక దానితర్వాత ఒకటిగా యూనివర్శిటీ యాజమాన్యం నియమించబడిన కమిటీ ఆధ్వర్యములో నిర్వహించబడును.

5. వేలము దక్కించుకున్న కొనుగోలుదారుడు మరుసటి దినము సాయంత్రం గం. 5:30 ని లోగా నిర్ణయించిన ధర ప్రకారం 100 (వంద) టన్నులకు సరిపడు మొత్తమును డిమాండ్ డ్రాఫ్ట్ రూపమున చెల్లించవలెను. వందటన్నులకు సరిపడు మొత్తము పూర్తి అయిన తదుపరి మరల పంద టన్నులకు సరిపడు మొత్తమును పై విధముగా చెల్లించవలెను. పై మొత్తము తూనిక కాటా ప్రకారం జరుగును.

6. కమిటీవారు నిర్ణయించిన ప్రకారము, వారి ఆదేశానుసారము వృక్షసంబంధ వ్యర్థాలను తొలగించవలెను.

7. గడువులోపల సమస్త వృక్షసంబంధ వ్యర్థాలను తొలగించుటలో విఫలమైనచో పాటను రద్దుచేసి, చెల్లించిన పైకమును (ధరావత్తుతో సహా) యూనివర్శిటీకి జమచేయబడును. మరియు తిరిగి వేలం నిర్వహించి ఏదైనా నష్టం వాటిల్లినచో సదరు నష్టమును అందులకు కారకుడైన పాటదారుని నుండి వసూలు చేయబడును.

[ P.T.O. ]

8. సమస్త వృక్షవ్యర్థాలను ఆయా నిర్ధేశిత ప్రాంతాల నుండి తమ స్వంత ఖర్చులతో (లోడింగ్, అన్‌లోడింగ్, రవాణా, తూనిక వగైరా) తరలించవలెను.

9. యూనివర్శిటీ వారు జారీచేయు గేటుపాసును సంబంధిత అధికారి నుండి పొందవలెను. గేటుపాసు లేనిచో రవాణాకు అనుమతించబడదు.

10. వృక్షసంబంధ ఆకులు, కొమ్మలు, రద్దు తదితర సమస్త వ్యర్థాలను పాటదారుడు పూర్తిగా తరలించి యూనివర్శిటీ సంబంధిత అధికారివారిచే ధృవీకరణ పొందిన తర్వాత ధరావత్తు వాపసు చేయబడును.

11. ప్రభుత్వ నిబంధనలననుసరించి సేల్సుట్యాక్సు, ఆదాయపన్ను మరియు ఇతర సంబంధిత పన్నులను పాటదారుడు అదనముగా భరించవలసియుండును. యూనివర్శిటీకి ఏవిధమైన సంబంధం లేదు.

12. ఈ వేలములో టేకు మరియు ఎర్రచందనం వృక్షములను మినహాయించడమైనది.

13. వేలము ప్రక్రియలోని నియమాలను సవరించుటకు, వేలము ప్రక్రియను ఎప్పుడైనను రద్దుపరచుటకు యూనివర్శిటీ యాజమాన్యం వారికి ఎల్లవేళల అధికారము కలదు. ఇందుపై ఎటువంటి సంప్రదింపులకు తావులేదు.

(K. RAMA MOHANA RAO)
REGISTRAR

## అంగీకార పత్రము

నేను ( ______________________________ ) పైన తెలుపబడిన షరతులకు లోబడి ఈ వేలములో పాల్గొనుచున్నాను. మీరు తెలిపిన షరతులు ఉల్లంఘించినచో యూనివర్శిటీ వారు తీసుకొనే ఎటువంటి చర్యకైనా బద్దుడునై ఉందునని నా సమ్మతిని తెలుపుచున్నాను.

స్థలం:

తేది : సంతకం

చిరునామా:

డిమాండ్ డ్రాఫ్ట్ వివరములు: